క్లుప్తంగా

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

భీమునిపట్నం: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గురువారం శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో మున్సిపల్ ఉన్నత పాఠశాల వద్ద విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్.సింహాచలం, ఉపాధ్యాయులు సుజాత, విజయలక్ష్మి, రాజు, గ్రంథాలయ అధికారి మహేష్ పాల్గొన్నారు.

నిత్యాన్నదానం దైవసంకల్పం



హెచ్‌ఎం మురళీమోహనరావును సత్కరిస్తున్న అర్చకుడు రవిగణేష్

తగరపువలస: చిట్టివలస జ్యూట్‌మిల్లు రామాలయంలో ఐదేళ్లుగా ప్రతి గురువారం నిత్యాన్నదానం నిర్వహిస్తున్న నిర్వాహకులను రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, చిట్టివలస జడ్పీహైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పాట్నూరు మురళీమోహనరావు ప్రశంసించారు. ఈ సందర్భంగా గురువారం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని గ్రహించిన ప్రతి ఒక్కరు అన్నార్తులను ఆదుకోవాలన్నారు. ఈ సందర్భంగా గురుస్వామి గండ్రేటి ఈశ్వరరావుతో కలిసి అర్చకుడు ఆకెళ్ల రవిగణేష్ ప్రధానోపాధ్యాయుడిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు మల్లిబాబు, మేకల శ్రీను, పిల్లా రాజేష్ పాల్గొన్నారు.

కొమ్మాదిలో మహాన్నదానం



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్యవర్గ సభ్యులు

కొమ్మాది: స్థానిక దేవి మెట్ట గ్రామ దేవత ముత్యాలమ్మ ఆలయంలో గురువారం బాల భాను అర్చక, పురోహిత సంఘం ఆధ్వర్యంలో మహాన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్తీకమాసంలో అన్నసమారాధన నిర్వహించడం దైవంతో పవిత్రమైందని ఆలయ అర్చకులు చక్రధర్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విద్యార్థులకు మేలు



దాకమర్రి జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ వాసురాజు

తగరపువలస: పుస్తక పఠనంతో విద్యార్థులకు మేలు జరుగుతుందని భీమిలి ఎంపీపీ దంతులూరి వాసురాజు అన్నారు. గురువారం దాకమర్రిలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసక్తి కలిగించే ఏ పుస్తకాలైన విద్యార్థులు నిరంతరం చదవాలన్నారు. దీని వలన ఆయా విషయాలు గుర్తుండిపోయి వాటిపై పట్టు సాధించగలుగుతారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చెల్లూరి పైడప్పడు, ఎంపీటీసీ సభ్యుడు చెల్లూరి నగేష్, మండలపార్టీ అధ్యక్షుడు గాడు శ్రీను, పాట్నూరు చంద్రశేఖర్, పల్లా సన్యాసిరావు, బొట్ట అప్పన్న పాల్గొన్నారు.

నటించేవాడు కావాలా.. నడిపించే వాడు కావాలా



జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

- మేకప్, వెన్నుపోటు నేతలను నమ్మవద్దు
- మంచిచేసే జగనన్ననే మళ్లీ సీఎంను చేసుకుందాం
- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

కొమ్మాది: మేకప్ వేసుకుని నటించే నాయకుడు కావాలో లేక ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పాలన అందిస్తూ నడిపించే నాయకుడు కావాలో ప్రజలే నిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. గురువారం జీవీఎంసీ 4వ వార్డు కాపులుప్పాడలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని పార్టీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో సినిమాల్లో నటించే వారు, రాజకీయాల్లో వెన్నుపోటు పొడిచేవారు మాయమాటలు చెబుతారని అవి నమ్మి ఓటు వేస్తే ఐదేళ్లు అంధకారంలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత నాలుగున్నరేళ్లలోనే వంద శాతం ఇచ్చిన హామీలను నెరవేర్చి దేశంలోనే అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని, ఇలాంటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ సీఎంగా రావాలని ఆలోచన చేయాలన్నారు. మాజీ మంత్రి, నియోజకవర్గ పరిశీలకులు బాలరాజు మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా నెరవేర్చిన ఘనత వైఎస్సార్‌సీపీదే అన్నారు. ఒక్క జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కొనడానికి అన్ని పార్టీలు ఏకమవుతున్నాయని, అయితే ఎంత ప్రయత్నించినా 2024లో అధికారం చేపట్టేది వైఎస్సార్‌సీపీనేనన్నారు. ఈకార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు పాల రమణారెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ బోర రామకృష్ణ, సాడి రమణ, కోడిబోయిన రమణ, విష్ణు, నాగోతి సింగన్న, వాసుపల్లి నల్లబాబు, కోడిబోయిన వరహాలు, పాల నాయుడు, తొత్తడి అప్పన్న పాల్గొన్నారు.

ప్రజల రక్షకుడు జగన్

ఆనందపురం : తనను నమ్ముకున్న ప్రజలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రక్షకుడిగా ఉంటూ వారి అవసరాలను తీర్చి ఆదుకుంటున్నారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చెప్పారు. మండలంలోని గండిగుండంలో గురువారం 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే 'కార్యక్రమంతో పాటు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల స్థితిగతులను తెలుసు కోవడానికి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేసిన తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజలు కష్టాలను కళ్లారా చూశారని చెప్పారు. అలా ప్రజలు కన్నీళ్లను తుడవడానికి కంకణం కట్టుకొని ప్రత్యేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారని చెప్పారు. రైతు భరోసా, నాడు-నేడు, అమ్మ ఒడి, చేయూత, విద్యా దీవెన, పేదలందరికీ ఇళ్లు, ఆసరా వంటి ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి ఆదుకుంటున్న మహానాయకుడని కొనియాడారు. ప్రజాసేవే పరమావధిగా భావిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కుంభకోణాల్లో ఇరుక్కుపోయిన చంద్రబాబు, సొంతంగా పోటీ పడలేని పవన్ కల్యాణ్‌లు కలిసి పోటీ చేసినా వారికి ఎన్నికల్లో కనీస గౌరవం కూడా దక్కదని చెప్పారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, సంక్షేమ పథకాలతో రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. పంచాయతీ నిధులతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండ్రెడ్డి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు బంక సత్యం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, ఎంపీటీసీ సభ్యురాలు పావాడ గౌతమి, నాయకులు పాండ్రింకి అప్పారావు, డోల దేవుడు, బీఆర్‌బీ నాయుడు, లెంక రాంబాబు, బొట్టా రామకృష్ణ, కోరాడ వెంకట రమణారావు, పినిశెట్టి సింహాచలం నాయుడు, చందక అప్పలస్వామి, పడాల రాము, చెన్నా సత్యం, లొడగల రమణ, గొలగాని వెంకట అప్పారావు, డోల ఆనంద్, రౌతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

జగన్ పాలనలో పేదల కళ్లలో ఆనందం

పద్మనాభం: సీఎం వై.ఎస్.జగన్ మోహన రెడ్డి పాలనలో పేదల కళ్లలో ఆనందం వెల్లివిరిస్తోందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గంధవరంలో గురువారం సాయంత్రం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పతకాలు అందించడంతో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డే సీం కావాలని అన్ని వర్గాల వారు కోరుకుంటున్నారని తెలిపారు. టీడీపీ, సినిమా షూటింగ్ పార్టీలవారి మాయమాటలను ప్రజలు నమ్మవద్దన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చిన హామీలను ప్రతి ఇంటికి తెలియజేయాలన్నారు. నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎన్నికల పరిశీలకుడు, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలిస్తున్నారన్నారు. 50 ఇళ్లకు ఒక వలంటీర్ ద్వారా ప్రజలకు ముంగిటకు సేవలందిస్తున్నట్టు తెలిపారు. నాడు-నేడు ద్వారా పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా ఆధునికీకరించారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైఎస్సార్ సీపీ జెండా ఎగుర వేశారు. సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంటుబోతు రాంబాబు, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, సర్పంచ్ జి.వి.కె.కె.వర్మ, ఎంపీటీసీ సభ్యుడు బి.వి.ఎస్.ఎస్.రాజు, వైఎస్సార్ సీపీ నాయకులు నెలివాడ స్వామినాయుడు, పల్లి గోవింద, పల్లి గణేష్ పాల్గొన్నారు.



ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ముత్తంశెట్టి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

వాణిజ్య బ్యాంకుల తరహాలో సేవలు

ఆనందపురం : రైతుల ప్రయోజనార్థం నిర్వహిస్తున్న సహకార సంఘాలు ద్వారా వాణిజ్య బ్యాంకుల తరహాలో సేవలు అందించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు మూడు జిల్లాల సహకార సంఘాల ఎడ్యుకేషన్ అధికారి సోమేశ్వరరావు చెప్పారు. ఆనందపురం సహకార సంఘంలో గురువారం 70వ అఖిల భారత సహకార వారోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పతకావిష్కరణ చేసిన ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల్లో సాంకేతికను ప్రవేశపెట్టామని, దీంతో సేవలన్నీ సులభతరమయ్యాయని వివరించారు. రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను అందిస్తున్నామని చెప్పారు. ఐదుగురు డ్వాక్రా మహిళలు గ్రూపుగా ఏర్పడితే చిన్నపాటి వ్యాపారాలు నిర్వహించుకోవడానికి రుణాలను అందిస్తామని వివరించారు. రైతులు రుణాలు తీసుకోవడమే కాకుండా వచ్చిన ఆదాయంలో కొంత మొత్తాన్ని సహకార సంఘాల్లో డిపాజిట్ చేయాలని కోరారు. సహకార సంఘం అధ్యక్షుడు పాండ్రింకి అప్పారావు మాట్లాడుతూ తమ సహకార సంఘం ద్వారా అర్హులైన రైతులతో పాటు కౌలు రైతులకు రుణాలను అందిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా రైతులకు రుణ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ సూపర్‌వైజర్ వేణు, ఆనందపురం, వేములవలస సహకార సంఘాల సీఈవోలు పంచముఖేశ్వరరావు, అబద్ధం, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



రైతుకు చెక్కు అందజేస్తున్న అప్పారావు, వాసుదేవరావు తదితరులు

సర్వే నంబర్ 25,26 రైతులకు పట్టాలు ఇవ్వాలి

తగరపువలస: చిట్టివలస పెద్ద చెరువు సర్వే నంబర్ 24లో ఉండగా దీనిని ఆనుకుని సర్వే నంబర్ 25, 26లలో సుమారు 50 మందికి చెందిన ఎ.8.68 సెంట్ల సాగు భూమికి పట్టాలు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. గురువారం వారు చిట్టివలసలో మాట్లాడారు.1947 మద్రాస్ న్యాయస్థానం తీర్పు ప్రకారం పెద్ద చెరువు నీరు ఆధారంగా సాగు చేసుకునే రైతులకు పట్టాలు ఇవ్వాలన్నారు. ఈ మేరకు గత నెలలో భీమిలిలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జేసీ విశ్వనాథన్‌కు వినతిపత్రం కూడా ఇచ్చామన్నారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ చేట్ల ఎల్లయ్యరెడ్డి, రైతులు చేట్ల ఎర్రయ్య, చేట్ల సతీష్, కొయ్య ఎర్రయ్యరెడ్డి, చేట్ల అప్పలసూరమ్మ, నరసింగరావు, చిల్ల ప్రమీల, కృష్ణవేణి, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రాము నాయుడు, 2వ వార్డు ఇంచార్జ్ ఎస్.కరుణాకరరెడ్డి వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి, జీరు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాధాకృష్ణ మహోత్సవానికి రండి

- ఆహ్వాన పత్రిక అందజేసిన యాదవ సంఘం నాయకులు

మధురవాడ: రాధాకృష్ణ మహోత్సవాలు, యదు మేళా ఉత్సవాలకు రావాలని వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డికి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు భరణికాన రామారావు గురువారం ఆహ్వాన పత్రిక అందజేశారు. మధురవాడ ఐటీ సెజ్ జంక్షన్ వద్ద గల ఆయన క్యాంప్ ఆఫీసులో కలిసి ఈ నెల 26న విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విశాఖ బీచ్ శ్రీరంగాపురం, గోకుల్ పార్కు వద్ద నిర్వహించే వేడుకలకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఆహ్వానం పలికిన వారిలో గుంటుబోయిన రవికుమార్, ప్రసాదుల భాగ్యానంద్, ఒమ్మిడి ఎల్లాజీ, ఈగల సత్యం, పల్లా మహేష్, కొండ్రు రామారావు, రామారావు తదితరులు ఉన్నారు.



వైవీ సుబ్బారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న యాదవ సంఘం నాయకులు

భవిత కేంద్రానికి ఎల్‌ఈడీ టీవీ బహూకరణ

మధురవాడ: విశాఖ రూరల్ మండలం మధురవాడలోని భవిత కేంద్రానికి అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలానికి చెందిన ముత్సకర్ల సింహాచలం నాయుడు జ్ఞాపకార్థం వారి కుమారులు ఎల్‌ఈడీ టీవీ, ఇతర సామగ్రి అందజేశారు.దాతలు వీర వెంకట సత్యనారాయణ, వీరు నాయుడు, వరహా నాగేశ్వరరావు, వెంకట స్వామి నాయుడు, శ్రీనివాసరావు, కోటేశ్వరరావులు 21 ఏళ్లుగా చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా సమకూర్చిన సామగ్రిని విద్యాశాఖ ఆర్‌జేడీ ఎం.జ్యోతి కుమారి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ స్టేట్ అబ్జర్వర్ అబ్దుల్ ఘని, ఎంఈవోలు సీహెచ్ రవీంద్రబాబు, పి.అనురాధ, ఐఈ కో ఆర్డినేటర్ ఎండీ ఆయేషా, పద్మనాభం మండల ఐఈఆర్పీలు శ్రీనివాసరావు, మినీ భవిత నిర్వాహకులు మహాలక్ష్మి, ఎస్‌కే సలీమా పాల్గొన్నారు.

థీమ్‌పార్క్ పనుల పరిశీలన

కొమ్మాది: జీవీఎంసీ 8వ వార్డు సాగర్‌నగర్ దరి వైఎల్‌పీ లే-అవుట్‌లో రూ.1.35 కోట్లతో నిర్మిస్తున్న థీమ్‌పార్క్ పనులను గురువారం జోన్ – 2 జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి పరిశీలించారు. ఈనెలాఖరుకు థీమ్ పార్క్ నిర్మాణం పూర్తి కావాలన్న జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు పనుల పురోగతిని పరిశీలించానన్నారు. థీమ్‌పార్క్‌లో ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్కు, ఓపెన్ థియేటర్, ఫౌంటైన్, వాకింగ్ ట్రాక్, ప్లాంటేషన్, పామ్ ప్లాంటేషన్, యోగా పార్క్, మరుగుదొడ్లు వంటివి నిర్మిస్తున్నామని, పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్టు ఆమె తెలిపారు. ఏఈ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



థీమ్‌పార్క్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి

216 ఎకరాల్లో పంట నష్టం



దాకమర్రిలో ఎండిన వరిపైరును పరిశీలిస్తున్న ఎంపీపీ వాసురాజు తదితరులు

తగరపువలస: భీమిలి మండలంలో మూడు పంచాయతీల్లో 217 మంది రైతులకు చెందిన 216 ఎకరాల వరిపైరు వర్షాభావం కారణంగా ఎండిపోయిందని ఎంపీపీ దంతులూరి వాసురాజు అన్నారు. భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సూచనలతో ఆయన గురువారం వరిపంట ఎండిన ప్రాంతాలను పరిశీలించారు. నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పించేందుకు గాను జేసీ విశ్వనాథన్‌కు వినతిపత్రం అందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు చెల్లూరి నగేష్, పాట్నూరు చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షుడు గాడు శ్రీను ఉన్నారు.

నెలాఖరు వరకు ఉచితంగా బ్రుసిల్లోస్ టీకాలు

మధురవాడ: బ్రుసిల్లోస్ అనే వ్యాధి పశువులు నుంచి మనుషులకు సంక్రమించి జ్యూనోటిక్ వ్యాధి అని, దీని నియంత్రణ చాలా అవసరమని మధురవాడ జోనల్ ఆఫీసు పక్కన్న ఉన్న చంద్రంపాలెం పశు వైద్య కేంద్రం వైద్యురాలు ఆర్.అనుపమ చెప్పారు. దీని నివారణ కోసం 4-8 నెలలు మధ్య వయస్సు గల ఆడ పెయ్యిలకు ఉచితంగా ఈ నెల 30వ తేదీ వరకు టీకాలు వేస్తున్నట్టు చెప్పారు. ఈ మేరకు ఇప్పటికే సిబ్బంది పశు యజమానుల ఇంటి దగ్గరకే వెళ్లి టీకాలు ఇస్తున్నారన్నారు.

ఈ అవకాశాన్ని ఈ పశువైద్య కేంద్రం పరిధిలో గల ఇటు పరదేశిపాలెం - జి.తిమ్మాపురం-యండాడ-శంభువాని పాలెంల మధ్యని ప్రాంతాలులోని పశుయజమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎవ్వరైనా యజమానులు తమ పెయ్యి దూడలకు టీకాలు వేయించకపోతే తమను నేరుగా సంప్రదించాలని వైద్యాధికారి అనుపమ కోరారు.

కమ్యూనిటీ హాలు కోసం సంతకాల సేకరణ

తగరపువలస: భీమిలి జోన్ రెండోవార్డు సంతపేటలో కమ్యూనిటీ హాలు నిర్మాణం కోరుతూ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు గురువారం సంతకాల సేకరణ నిర్వహించారు. ఏళ్ల తరబడి సంతపేటలో కల్యాణమండపాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. బయట ప్రాంతాలకు వెళ్లి ఫంక్షన్లు నిర్వహించుకుంటున్నారు. కమ్యూనిటీ హాలు నిర్మాణ విషయాన్ని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లేందుకు సంతకాల సేకరణ చేపట్టామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశీరెడ్డి, మాజీ కౌన్సిలర్ చేట్ల ఎల్లయ్యరెడ్డి, నాయకులు జగన్నాథ ఎల్లాజీ, చేట్ల శ్రీనివాసరెడ్డి, ఉప్పాడ అప్పలరెడ్డి, ఊడికల శ్రీరామమూర్తి, ఎర్రయ్యరెడ్డి, చిల్ల ప్రమీల, కృష్ణవేణి, అప్పలసూరమ్మ, జీరు పద్మ పాల్గొన్నారు.



సంతపేటలో సంతకాల సేకరణ నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

చిట్టిచేతులు.. గట్టి సాయం

తగరపువలస: భీమిలి నీడీ వెల్ఫేర్ సొసైటీ, వెంపాడ వెల్ఫేర్ సొసైటీ సంయుక్తంగా స్థానిక అంబేడ్కరు కూడలిలో నిర్వహిస్తున్న ఫుడ్ బ్యాంకుకు చుట్టుపక్కల వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సాయం చేస్తున్నారు. ఇక్కడి ఫుడ్‌బ్యాంకు ద్వారా ప్రతిరోజూ 200 వరకు ఆహార ప్యాకెట్లను అన్నార్తులకు అందిస్తున్నారు. దీంతో విద్యార్థులే రోజూ సగం ప్యాకెట్లను సమకూరుస్తున్నారు. విద్యార్థులు పాఠశాలకు వచ్చేటప్పుడు తమ లంచ్ బాక్సుతో పాటు మరొకరికి అదనంగా భోజనం తయారు చేయించి పాఠశాల ద్వారా నిర్వాహకులకు అందిస్తున్నారు. నిత్యం ఏదో ఒక పాఠశాల నుంచి విద్యార్థులు ఈ విధంగా ఆహారప్యాకెట్లు తీసుకువచ్చి అన్నార్తుల ఆకలి తీరుస్తున్నందుకు పలువురు అభినందిస్తున్నారు.



ప్యాకెట్లతో చిట్టివలస శ్రీరామకృష్ణ విద్యార్థులు

శ్రీ ధర్మ శాస్తా పీఠంలో బాలరాజు

పద్మనాభం: మండలంలోని మద్దిలో భక్తుల సహకారంతో నిర్మించిన శ్రీ ధర్మ శాస్తా సేవా పీఠాన్ని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు గురువారం దర్శించుకున్నారు. పీఠంలో పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా బాలరాజును ఎంపీపీ కంటుబోతు రాంబాబు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు పాల్గొన్నారు.

శ్మశానవాటిక నిర్మాణ పనుల ప్రారంభం

తగరపువలస: భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చొరవతో రూ.42 లక్షల వ్యయంతో చిల్లపేట శ్మశానవాటిక అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ఈ నిధులతో ముందుగా శ్మశానవాటిక చదును చేసి ప్రహరీ నిర్మాణం చేపడతామని 2వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం శ్మశానవాటిక సరిహద్దులను పరిశీలించారు. వీరిలో వార్డు అధ్యక్షుడు చిల్ల భాస్కరరెడ్డి, బింగి హరికిరణ్‌రెడ్డి, సరగడ శివాంజనేయరెడ్డి, దల్లి అప్పలరెడ్డి, మునకాల ఆదినారాయణరెడ్డి, చిల్ల సూరినరసయ్యరెడ్డి, జీరు వేణు, జె.శివారెడ్డి, నీలాపు సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శ్మశానవాటికను చదును చేస్తున్న దృశ్యం

నాక్ ర్యాంకుపై హర్షాతిరేకాలు

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం నాక్ ఏ డబుల్ ప్లస్ గ్రేడ్ సాధించడంపై వర్సిటీ ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు. గురువారం ఉదయం ఏయూ వీసీ ప్రసాదరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏయూలోని మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద కేక కట్ చేసి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, తదితరులు పాల్గొన్నారు. అలాగే వీసీ పీవీజీడీ ప్రసాద రెడ్డిని పలువురు ప్రముఖులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పూర్వ వీసీ ఆచార్య జగన్నాథరావు, ఏయూ ఇంజినీరింగ్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ పి.ఎస్.అవధాని, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ జాన్‌వెస్లీ, మాజీ ఎమ్మెల్యే ఎస్.ఎ.రెహమాన్ శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.



ఏయూలో కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్న రెక్టార్ సమత, రిజిస్ట్రార్ జేమ్స్ స్టీఫెన్

మెట్రో రైళ్ల అవసరం ఎంతైనా ఉంది

కొమ్మాది: రవాణా అవసరాలు తీర్చడానికి మెట్రో రైలు ప్రాజెక్టుల అవసరం ఎంతైనా ఉందని, వీటి నిర్మాణంలో కూడా అదే స్థాయిలో సవాళ్లు ఎదురవుతున్నాయని చెన్నై మెట్రో రైలు లిమిటెడ్ అదనపు జనరల్ మేనేజర్ డి. గురునాథ్ రెడ్డి అన్నారు. గీతంలో సివిల్ ఇంజినీరు విభాగంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మెట్రో రైలు ప్రాజెక్టుల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం, నిర్మాణంలో సవాళ్లను ఆయన వివరించారు.

వలస వచ్చేవారికి మైగ్రేషన్ సర్టిఫికెట్లు ఇవ్వండి

తగరపువలస: పార్వతీపురం మన్యం జిల్లా నుంచి విశాఖకు వలస వచ్చిన రెడ్డిక సామాజిక వర్గానికి మైగ్రేషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరుతూ గురువారం రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్లు శీరపు అప్పలరెడ్డి, రౌతు భాస్కరరెడ్డి కోరారు. గురువారం వారు సంగివలసలో మాట్లాడారు.

ఉత్తరాంధ్రలో ఉపాధి కోసం వలస వచ్చిన తమ సామాజికవర్గ ప్రజలకు తహసీల్దార్లు మైగ్రేషన్ సర్టిఫికెట్లు ఇస్తే విశాఖలో రెడ్డిక కుల ధ్రువీకరణ పత్రాలతో లబ్ధి పొందుతారన్నారు. ఈ మేరకు జిల్లాలో పలువురు తహసీల్దార్లను కలిసి ఈ మేరకు వినతిపత్రాలు అందించగా సానుకూలంగా స్పందించారన్నారు.